క్లుప్తంగా

భక్తులతో పోటెత్తిన ఉసేన్‌స్వామి దర్గా



ఉసేన్‌స్వామికి ఫాతెహాలు సమర్పిస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరు గ్రామంలో వెలసిన ఉసేన్‌స్వామి దర్గాకు గురువారం భక్తులు పోటెత్తారు. జిల్లాతోపాటు కర్నూలు, వైఎస్సార్, అనంతపురం జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జెండాలు, పూలదట్టీలను స్వామివారికి అలంకరించారు. ఉసేన్‌స్వామికి భక్తులు ఫాతెహాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

కార్మికులు అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

బనగానపల్లె రూరల్ : పరిశ్రమల్లో విధులు నిర్వర్తించే కార్మికులతోపాటు యాజమాన్యాం అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని బనగానపల్లె అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ నరసింహులు సూచించారు. మండలంలోని యనకండ్ల గ్రామ సమీపంలో ఉన్న జయజ్యోతి సిమెంట్ పరిశ్రమలోని కార్మికులకు, కాలనీవాసులకు అగ్నిప్రమాదాల నివారణపై ఆయన అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అలాగే గ్యాస్ సిలిండర్ లీకేజీ అయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను కాలనీవాసులకు వివరించారు.

పేరుసోములలో ట్యాంకర్లతో నీటి సరఫరా



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న మహిళలు

సంజామల: మండల పరిధిలోని పేరుసోముల గ్రామంలోని పలు కాలనీల ప్రజలకు ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేస్తున్నారు. బస్టాండ్ ఏరియా, ఎస్సీ కాలనీ, దస్తగిరి స్వామి ఏరియాలలో నీటి సమస్య ఉండడంతో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నామని వైస్ ఎంపీపీ చిన్న బాబు తెలిపారు. ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటునామని చెప్పారు. దాదాపు నెల నుంచి ట్యాంకర్లతో తాగునీరు అందిస్తున్నామని వైస్ ఎంపీపీ తెలిపారు.

బలిజ సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా సుబ్బరాయుడు



సుబ్బరాయుడిని సన్మానిస్తున్న నాయకులు

కొలిమిగుండ్ల(అవుకు): శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం మండల వైస్‌ప్రెసిడెంట్‌గా కందుకూరు సుబ్బరాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రం అవుకు బలిజ సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షుడు కునుకుంట్ల రామన్న ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నీరుకట్టు కిట్టన్న, సభ్యులు కంపిలి నారాయణ, గుర్రాల రామాంజనేయులు, జక్క మధు, శనిగల వెంకటేశ్వర్లు, జునుపటి వరప్రసాద్, చిరుతనూరు వేణు, ఎల్లనూరు సుబ్బయ్య పాల్గొన్నారు.

మాధవరంలో అర్జున్‌రెడ్డి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

ప్యాపిలి: మండల పరిధిలోని మాధవరంలో గురువారం మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, రాజా మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి మలిరెడ్డి అమర్‌నాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మలిరెడ్డి చెన్నారెడ్డి మలిరెడ్డి శివశంకర్ రెడ్డి, బలరాముడు, బాల వెంకటేష్, సోమశేఖర్ రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కోవెలకుంట్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని కోవెలకుంట్ల–నంద్యాల ఆర్‌అండ్‌బీ రహదారిలో ఉన్న రేవనూరు పోలీస్‌స్టేషన్ వద్ద గురువారం వాహనాలను తనిఖీ చేశారు. నంద్యాల, ఆళ్లగడ్డ, జమ్మలమడుగు, బనగానపల్లె, తదితర ప్రాంతాలవైపు వెళుతున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఎస్‌ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు.

సంజామల: మండల పరిధిలోని నొస్సం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. అనుమానితుల వివరాలు తెలుసుకున్నారు. మద్యం, నగదు తరలింపుపై నిఘా ఉంచామని ఎస్‌ఐ తెలిపారు.

అభివృద్ధి చేశాం... ఆదరించండి

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీలో చేరిన దొరపల్లె, ఉడుములపాడు, సీసంగుంతల వాసులు



మంత్రి బుగ్గన సమక్షంలో పార్టీలో చేరిన ఉడుములపాడు టీడీపీ కార్యకర్తలు



మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సీసంగుంతల టీడీపీ నాయకులు

డోన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో డోన్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని, మరోమారు ఆదరించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల కేంద్రాలతోపాటు పల్లెల్లోనూ మౌలిక వసతులు కల్పించామని, పార్టీలు,కులమతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేశామని గుర్తు చేశారు. స్థానిక స్వగృహంలో మంత్రి బుగ్గన సమక్షంలో గురువారం దొరపల్లె, ఉడుములపాడు, సీసంగుంతల వాసులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, అన్నివిధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ఉడుములపాడుకు చెందిన 30 కుటుంబాలు

మండలంలోని ఉడుములపాడుకు చెందిన 30 కుటుంబాలు గురువారం ఎంపీటీసీ సుమిత్రమ్మ, వైఎస్సార్‌సీపీ నాయులు పెద్దిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నడిపి మద్దిలేటి, వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన సత్యనారాయణశెట్టి, గణేష్ కుమార్ రెడ్డి, మల్లికార్జున, ఓబులేసు, తలారి రవి, మధుకళ్యాణ్, ఆటో రామాంజి, ఆటో సుబ్బరాయుడు, అశోక్, ప్రదీప్, అంజి, ధను, అనిల్, బ్రహ్మం, బోగోలు నరసింహ, రాజేశ్వరమ్మ, లక్ష్మీదేవి, బాలరాజు, మంగలి తిమ్మరాజు, శేషుకుమార్, బింగి జయరాముడు తదితరులకు మంత్రి బుగ్గన వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు దూదేకుల అల్లాభకాస్, శివప్రసాద్‌రెడ్డి, చంద్ర, గణేష్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగదుర్తి మోహన్‌రెడ్డి, సోమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీసంగుంతల గ్రామస్తులు....

సీసంగుంతల సర్పంచ్ సిద్ధయ్య ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన సమక్షంలో ఆలా క్రిష్టయ్య, బండారు సోమన్న, తోక రామయ్య, గొల్ల పాపన్న, పాపయ్య, రమణయ్య, చిన్న రంగయ్య, ధనుంజయ, తోక రమేష్, రాజయ్య, సురేష్, రాము, కంబగిరి, క్రిష్ణ, గుండాల రామక్రిష్ణ, శ్రీను, కొమ్ము చంద్ర, రాశిపోగుల సుంకన్న, ఈదూర్‌బాషా, వెంకట్రాముడు, సురేష్, పెద్దయ్య, వెంకటేష్, మల్లై రాధాక్రిష్ణ, వెంకటప్ప, బత్తిన వెంకటేష ఆర్.పెద్దయ్య, బోయ చిన్న మద్దయ్య, రామిరెడ్డి, రాజశేఖర్, రాఘవేంద్ర, ఆలా పరమేష్, షేక్షావలి, మల్లికార్జున, సోమన్న, నారాయణ, మనోహర్, శేఖర్, రామచంద్రుడు, దస్తగిరి, హరీష్, కొమ్ము క్రిష్టన్న, గుండాల శ్రీను, నాగార్జున, రామసుబ్బయ్య, తోక రామచంద్రుడు, పెనుమాడి గోపాల్, మల్లికార్జున తదితరులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి.

• మాట్లాడుదాం అంటూ పిలువడం... టీడీపీ కండువాలు కప్పడం !

డోన్ టౌన్ : టీడీపీ డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, తెలుగు తమ్ముళ్లు....ఇతర పార్టీ నాయకులను బలవంతగా టీడీపీ కండువాలు కప్పుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతా ఉత్తుత్తి చేరికలే... మాట్లాడుదాం అంటూ పిలిచి టీడీపీ కండువాలు కప్పుతున్నారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు కొందరు బాధితులు. ఇందుకు నిదర్శనం రెండు రోజుల క్రితం కోట్ల సమక్షంలో ఓబులాపురం గ్రామానికి చెందిన ఓబులేసు అనే వ్యక్తి టీడీపీలోకి వచ్చినట్లు పత్రికలు వార్తను ప్రచురించగా అదే వ్యక్తి గురువారం సీపీఐ ఆఫీసులో జిల్లా కార్యదర్శి రంగనాయుడు సమక్షంలో నేను సీపీఐలో కొనసాగుతానని తేల్చి చెప్పారు. కేవలం కోట్ల ప్రకాష్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా పలకరించడానికి వెళ్తే టీడీపీలో చేరినట్లు ప్రకటించుకోవడం సరైంది కాదన్నారు. అలాగే కోట్ల సుజాతమ్మ బుధవారం దొరపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహించి కొంత మందికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలో చేరారు అని ప్రకటించగా వారు గురువారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహానికి వచ్చి వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామన్నారు. వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకుని బుగ్గన వెంటే తాము అంటూ స్పష్టం చేశారు కూడా. దీంతో టీడీపీ బలవంతపు పార్టీ మార్పుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి బుగ్గన వెంటే ఉంటాం

- జంగాల కాలనీవాసులు



మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన దొరపల్లె బుడగ జంగాల వాసులు

తాము ఎప్పటికీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వెంటే ఉంటామని మండలంలోని దొరపల్లె బుడగ జంగాల కాలనీవాసులు స్పష్టం చేశారు. సమస్యలు తెలుసుకునేందుకు రావాలంటూ పిలుపించుకుని టీడీపీ నాయకులు ఆ పార్టీ కండువాలు తమకు కప్పి ప్రకటనలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించడంతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించిన మంత్రి బుగ్గనను వీడమని, ఆయన వెంటే ఉంటామని తేల్చి చెప్పారు. ఈ మేరకు గురువారం 200 కుటుంబాలు మళ్లీ మంత్రి బుగ్గన సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. మహేష్, జమ్మన్న, కదిరప్ప, నాగిశెట్టి, కుళ్లాయప్ప, నరసింహుడు, అద్దాల ఎల్లప్ప, నాగరాజు, బుజ్జి, సుంకన్న, చిన్న నరసింహుడు, శ్రీను, ముక్కుశెట్టి జమ్మన్న, పెద్దనరసప్ప, బాలయ్య, రాంబాబు, మున్నా తదితరులకు మంత్రి బుగ్గన వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



ఆర్ఎస్ రంగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

బేతంచెర్ల: పేదల అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్‌రెడ్డి, సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, ఎంపీటీసీలు నాగ శేషు, వెంకటల క్ష్మమ్మ, మాజీ సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను బుగ్గన అర్జున్‌రెడ్డి కోరారు.

బేతంచెర్ల నగర పంచాయతీ

బేతంచెర్ల నగర పంచాయతీలోని 4, 5, 6 వార్డుల్లో చైర్మన్ చలం రెడ్డి, కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని చైర్మన్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, దస్తగిరి, శేఖరయ్య, జయరామిరెడ్డి, ముస్తఫా, పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నాగేశ్వరావు, సత్యం రెడ్డి,తిమోతి, మోహన్‌రెడ్డి, మద్దిలేటిస్వామి తదితరులు పాల్గొన్నారు.



బేతంచెర్ల పట్టణంలో ప్రచారం చేస్తున్న చైర్మన్ చలం రెడ్డి

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి



భీమునిపాడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని జయమ్మ, మేధాశ్రీరెడ్డి

కోవెలకుంట్ల: సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరలా పట్టం కట్టాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి ప్రజలను కోరారు. గురువారం కోవెలకుంట్ల మండలం భీమునిపాడులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, గ్రామానికి చెందిన అనిల్‌కుమార్‌రెడ్డి, గోదుల ఓబులరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వీరారెడ్డి తదితరులతో కలిసి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గడిచిన ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు అందజేశారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న చిరంజీవి

డోన్ రూరల్ : సీఎం వైఎస్ జగన్ చేసిన అభివృద్ధిని చూసి మరోమారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మండల యూత్ విభాగం అధ్యక్షుడు చిరంజీవి ప్రజలను కోరారు. మండల పరిధిలోని గోసానిపల్లి, చింతలపేట గ్రామాలలో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రాలతోపాటు గ్రామాలను మంత్రి బుగ్గన అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గోసానిపల్లి సర్పంచ్ మాధవస్వామి, చింతలపేట సర్పంచ్ చంద్రబాబు, నాయకులు రాజు, హుసేన్, భాస్కర్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, మహేష్, సుధాకర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం



ప్రచారం నిర్వహిస్తున్న చల్లా రాజశేఖర్‌రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

కొలిమిగుండ్ల(అవుకు): వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం సాధ్యమైందని ఎంపీపీ చల్లా రాజశేఖర రెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం అవుకు కాలనీల్లో ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసులరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

కేసు నమోదు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణంలో గడ్డవీధిలో గత నెల 22న జరిగిన చోరీ ఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వర ప్రసాద్ తెలిపారు. కాలనీకి చెందిన పెద్దిరెడ్డి కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి ఓ శుభకార్యానికి వెళ్లారు. గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంటిలో ఉన్న రూ. 80 వేల వెండి వస్తువులు అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దొంగల కోసం గాలింపు చేపట్టినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

కంబయ్య ఉత్సవాలకు వేళాయె...

- నేటి నుంచి లక్ష్మీ కంబగిరి స్వామి తిరుకల్యాణ మహోత్సవాలు
- 23న శ్రీవారి కల్యాణం



శ్రీ లక్ష్మీ కంబగిరిస్వామి,లక్ష్మీదేవి, సద్దలక్ష్మి ఉత్సవ మూర్తులు

అవుకు: మండల కేంద్రానికి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఎర్రమల కొండల్లోని జక్కలేరు వాగు ఒడ్డున ఉడుము రూపంలో స్వయంభువుగా వెలిసిన లక్ష్మీ కంబగిరి స్వామి భక్తుల కోర్కెలను తీర్చే కొంగు బంగారంగా సుప్రసిద్ధి గాంచారు. ఏటా చైత్రశుద్ధ పౌర్ణమి రోజున లక్ష్మీ కంబగిరిస్వామి తిరు కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహిస్తారు. ఆలయ ధర్మకర్త చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఆరు రోజులు అంగరంగ వైభవంగా సాగుతాయి. ఆలయ ప్రాంగణంలో నిద్రచేసి మరుసటి రోజు స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఉత్సవాలను తిలకించిందేకు డోన్, గుత్తి, తాడిపత్రి, యాడికి, రాచర్ల, ప్యాపిలి, బేతంచెర్ల, అవుకు, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, సంజామల మండలాలతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం ఉత్సవాల సందర్భంగా తాడిపత్రి, డోన్, బనగానపల్లె డిపోల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారు.

19 నుంచి కల్యాణోత్సవాలు..

ఏప్రిల్ 19 వ తేదీ చైత్ర శుద్ధ ఏకాదశి నుంచి లక్ష్మీ కంబగిరి స్వామి తిరుకల్యాణ మహోత్సవాలు ప్రారంభమవుతాయి. ముందురోజు 18 వ తేదీన మండల పరిధిలోని ఉప్పలపాడులో స్వామివారిని పెళ్లి కుమారునిగా చేసి గ్రామోత్సవం నిర్వహిస్తారు. అనంతరం 19 వ తేదీన శ్రీ కంబగిరి స్వామి, లక్ష్మీదేవి, సద్దలక్ష్మిల ఉత్సవ మూర్తులను ఉప్పలపాడు నుంచి పల్లకిలో కొండపైకి తీసుకొస్తారు. 20 హనుమత్ వాహనం, 21న గరుడ వాహనం, 22న గజవాహనాల్లో స్వామివారిని ఊరేగిస్తారు. 23వ తేదీ చైత్ర శుద్ధ పౌర్ణమిలో ఉదయాన్నే వేద పండితులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం కల్యాణమూర్తుల రథోత్సవం ఉంటుంది. 24న సాయంత్రం పారువేట నిర్వహించి, రాత్రికి ఉత్సవమూర్తులను ఉప్పలపాడు గ్రామానికి చేరుస్తారు. అక్కడ ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం నిర్వహిస్తారు.

ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం



ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో లక్ష్మీ కంబగిరి స్వామి తిరుకల్యాణ మహోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. స్వామివారికి భక్తుల ఆదరణ ఎక్కువ అని, రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తకుండా డోన్, బనగానపల్లె డిపోల నుంచి బస్సులు ఏర్పాటు చేశాం. ఆలయ ప్రాంగణంలోనూ భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించాం.

– ఆలయ ధర్మకర్త చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి

పేదలు, పెత్తందారుల మధ్య జరిగే ఎన్నికలు

- పేదోళ్ల పక్షాన సీఎం జగన్ పోరాటం
- కూటమికి బుద్ధి చెప్పండి
- ఆరుగ్రామాల్లో ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



వెలగటూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

కోవెలకుంట్ల: 2024 సార్వత్రిక ఎన్నికలు పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్నాయని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కోవెలకుంట్ల మండలంలోని వెలగటూరు, బిజనవేముల, ఎం. గోవిందిన్నె, పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల, వల్లంపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్దన్‌రెడ్డి, ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు), రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఏపీఎస్‌జీఓ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసనాయక్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి అమడాల శంకరయ్య, వెంకటేశ్వరరెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్‌షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలు పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మేలు చేసిందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు వర్తింపచేశారన్నారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే ఓటు వేయమన్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గడిచిన ఐదేళ్లలో రూ. 1,645 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వలంటర్ వ్యవస్థను జీర్ణించుకోలేని చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి పింఛన్ల పంపిణీని అడ్డుకున్న దుర్మార్గుడన్నారు. చంద్రబాబు, ఎల్లో మీడియా ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్షాన ఉన్నారన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని ప్రజలను కోరారు.

కూటమిని చిత్తుగా ఓడించండి

కుట్రలు, కుతంత్రాలతో ప్రజల్లోకి వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని చిత్తుగా ఓడించి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కాటసాని ప్రజలకు పిలుపునిచ్చారు. 2014 ఎన్నికల్లో 650 అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు రైతులు, డ్వాక్రా మహిళలు, నిరుద్యోగులు, యువతతోపాటు అన్ని వర్గాలను మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మరలా ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ నాయకులు మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్లోకి వస్తున్నారన్నారని విమర్శించారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకోవాలని, సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి సుపరిపాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి రెండవసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, బాలమద్దిలేటి, పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, మాధవరెడ్డి, బాలుడు, తిమ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎల్‌ఐసీ రామసుబ్బారెడ్డి, రఘునాథరెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామిరెడ్డి, రమేష్‌రెడ్డి, డీవీ శేషిరెడ్డి, ఏర్వ శేషిరెడ్డి, నాగార్జునరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోతం రామ్మోహన్‌రెడ్డి, ఈర్నపాటి సుబ్బరాయుడు, రామసుబ్బారెడ్డి, రాంశంకర్‌రెడ్డి, దినకర్, దశరథరామిరెడ్డి, గజ్జెలరెడ్డి, హరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

53 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 53 మంది వలంటీర్లు గురువారం ముకూమ్మడిగా రాజీనామాలు చేశారు. బిజనవేముల గ్రామ సచివాలయ పరిధిలో 12 మంది, రేవనూరులో 8 మంది, కోవెలకుంట్ల 4వ సచివాలయ పరిధిలో 14 మంది, మూడులో ఏడుగురు, రెండులో ఏడుగురు, ఐదులో ముగ్గురు, 1వ సచివాలయ పరిధిలో ఇద్దరు చొప్పున వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదున్నీసాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండడంతో స్వచ్ఛందగా రాజీనామా చేశామన్నారు. ఇకపై వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విజయం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

సంజామల: మండల పరిధిలోని పేరుసోముల గ్రామానికి చెందిన నలుగురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. అమ్మన్ని, తమాను జ్యోతి, అచ్చుకట్ల షాహినాబి, దూదేకుల షకిలాబీ రాజీనామా పత్రాలను పంచాయితీ కార్యదర్శి విక్రంకు అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన 11 వలంటీర్లు మూడవ తేదీన రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

ప్యాపిలి: మండల పరిధిలోని బూరుగల గ్రామంలో పని చేస్తున్న 8 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు వారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సాయి మనోహర్‌కు అందజేశారు. అనంతరం వలంటీర్లు కంబగిరి స్వామి, బాల సుంకన్న, జానకిరాముడు, రాయుడు, మాధవకృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాలన్న సదుద్దేశంతో తాము వలంటీర్లుగా పని చేస్తున్నట్లు తెలిపారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు తమను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని, మనస్తాపంతో రాజీనామా చేశామన్నారు.

బనగానపల్లె రూరల్ : వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతూనే ఉన్నాయి. బనగానపల్లె పట్టణంలోని ఐదు సచివాలయాల్లో విధులు నిర్వర్తించే 120 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఇన్‌చార్జీ ఎంపీడీఓ నాగరాజుకు గురువారం అందజేశారు. అలాగే నందవరం గ్రామ సచివాలయం-1,2లో విధులు నిర్వహించే మొత్తం 12 మంది వలంటీర్ల జిలాన్ బాషా, నాగేంద్ర, రోషిని, బాల కుళ్లాయి, ముక్తియర్ బాషా, మస్తాన్, మోహన్, సుధాకర్ గౌడ్, శ్రావణి, సుచరిత, అనిత, మహేశ్వరమ్మ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి మహేష్‌కు అందజేశారు.

నేడు మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం ప్యాపిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం కొత్త బస్టాండ్ నుంచి శ్రీరామ థియేటర్ వరకు పాదయాత్రగా మంత్రి ప్రచారంలో పాల్గొంటారన్నారు. అనంతరం నేసేపేట, మెయిన్ బజార్‌లో ఎన్నికల ప్రచారం చేస్తారని తెలిపారు. సాయంత్రం పెద్దపొదిళ్లలో మంత్రి ప్రచారం చేస్తారని, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం

బనగానపల్లె : బనగానపల్లె మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పలు గ్రామాల్లో రోడ్డు షో, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. వెంకటాపురం, పండ్లాపురం, వితలాపురం, అప్పలాపురం, మిట్టపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం, రోడ్డు షో నిర్వహిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గిద్దలూరులో టీడీపీకి ఎదురు దెబ్బ

- 40 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన గిద్దలూరు టీడీపీ వాసులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్ సీపీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. సంజామల మండల గిద్దలూరు గ్రామానికి చెందిన 40 టీడీపీ కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. బెల్లం శ్రీరాములు, బెల్లం మోహన్‌రాజు, బెల్లం అబ్రహం, బెల్లం పుల్లయ్య, బెల్లం దేవసాయం, బెల్లం యాకోబు, ఏసుదాసు, మునయ్య, లక్ష్మయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, బోరుగుల ప్రసాద్, రఘునాథ్‌రెడ్డి, నాగన్న, రామభద్రుని పల్లెగోవిందు, మిద్దె ప్రసాద్, తలారి సుబ్బయ్య, చాకలి కృష్ణయ్య, సంజీవుడు, రామాంజనేయులు, రవీంద్రరాజు, బాషా, ఉప్పలపాడు బాషా, భూషన్నగారి శ్రీను, తిమ్మయ్య, రాఘవాచారి, పెద్దహుస్సేన్‌వలి, చిన్నన్న, కాంత్, చిన్న లింగన్న మిద్యానాయుడు, గురుప్రవీణ్ తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్ర మంలో గిద్దలూరు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల రామచంద్రారెడ్డి, కాటసాని యల్లారెడ్డి, కాటసాని జయరామిరెడ్డి, తెలుగు పెద్దయ్య,రామభద్రుని పల్లె యంగన్న, వడ్డె రమణ, తెలుగు వెంకటేశ్వర్లు, ఉమ్మలరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మల్కిపక్కిర్‌సా, ఉడిగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

కోవెలకుంట్ల: మండలంలోని బిజనవేములలో టీడీపీకి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గడ్డం శంకర్‌రెడ్డి, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి తమ అనుచరులతో గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రకమంలో మండల నాయకుడు భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.